ఋణ ఒప్పందము
ఈ ఒప్పందము ఈ దిగువన ఈ ఒప్పందానికి జతచేయబడిన షెడ్యూల్ లో నిర్దేశించబడిన స్థలము మరియు తేదీలలో అమలుచేయబడింది.

మధ్య

ఈ షెడ్యూల్‌లో ఇందుమూలముగా వివరించబడిన మరియు ఏర్పాటు చేయబడిన ఋణగ్రహీత, సహ-దరఖాస్తుదారుడు (ఇకపై ఉమ్మడిగా "ఋణగ్రహీత" అని పిలువబడతారు) మరియు ఈ షెడ్యూల్‌లో ఇందుమూలముగా వివరించబడిన మరియు ఏర్పాటు చేయబడిన జామీనుదారుడు అంటే, దాని సంబంధమైన సందర్భము లేదా అర్థానికి వ్యతిరేకముగా ఉంటే మినహా, వారి వారసులు, కార్యనిర్వహణాధికారులు, నిర్వాహకులు, నామినీలు, బాగస్వాములు, చట్టబరమైన ప్రతినిధులు మరియు వారి సక్సెసర్స్ ఇన్ ఇంటరెస్ట్ అందరు అని అర్థము, మరియు వీరు ముందటి పార్టీగా పరిగణించబడతారు.

మరియు

కంపెనీల చట్టము 1956 ప్రకారము రిజిస్టర్ అయిన సంస్థ మరియు కంపెనీల చట్టము 2013 ప్రకారము చెలామణి అవుతున్న మరియు తన రిజిస్టర్డ్ కార్యాలయాన్ని ముంబై పూణె రోడ్, అకుర్డీ, పూణె-411035 వద్ద కలిగిన మరియు భారతదేశములో పెరువేరు ప్రాంతాలలో తన శాఖా కార్యాలయాలు కలిగిన బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై "బీఎఫ్ఎల్" లేదా ఋణదాత అని పిలువబడింది) మరియు దాని సంబంధమైన సందర్భము లేదా అర్థానికి వ్యతిరేకముగా ఉంటే మినహా తమ వారసులు, నిర్వాహకులు మరియు హక్కుదారులు అందరు అని అర్థం మరియు రెండవ పార్టీగా పిలువబడుతుంది.

ఋణగ్రహీత బజాజ్ ఆటో లిమిటెడ్ నుండి మరియు/లేదా మరే ఇతర ఉత్పత్తి యొక్క విక్రేత నుండి అయినా ఒక ఉత్పత్తిని కొనుగోలు చేయుటకై ఆర్థిక సహాకారము కొరకు సంతకము చేయబడిన /ఎలక్ట్రానిక్ గా సబ్మిట్ చేయబడిన/ప్రక్రియ చేయబడిన దరఖాస్తుపత్రాన్ని సబ్మిట్ చేశారు. (ఉత్పత్తి, డీలర్, మరే ఇతర ఉత్పత్తి యొక్క విక్రేత, ఆర్థిక సహకారములో మొదలైన వివరాలు ఈ ఒప్పందానికి జతగా ఉన్న షెడ్యూల్ లో అనుగుణ్యంగా నిర్వచించబడ్డాయి)

బీఎఫ్ఎల్ తదనుగుణంగా నిర్దిష్ట కాలపరిమితికి వడ్డీ యొక్క ఋణాన్ని ఈ దిగువన వివరించబడిన కొన్ని నియమ నిబంధనల మేరకు మంజూరు చేయుటకు అంగీకరించింది (ఈ ఒప్పందానికి జతగా ఉన్న షెడ్యూల్ లో మరింత వివరంగా నిర్వచించబడింది)

I. నిర్వచనలు మరియు వివరణలు:

1. "దరఖాస్తు పత్రము" అంటే, ఋణము రూపకంగా ఆర్థిక సహాకారము అందించుటకై బీఎఫ్ఎల్ కు ఋణ అభ్యర్థనను ప్రక్రియ చేయుటకు అవసరమైన అన్ని వివరాలు/డాక్యుమెంట్లు/సమాదారముతో కలిపి ఋణగ్రహీతచే పూర్తి చేయబడిన మరియు సంతకము చేయబడిన లేదా ఎలక్ట్రానికల్‌గా సబ్మిట్ చేయబడిన ఋణగ్రహీత చేసి అభ్యర్థన.
2. "మాండేట్/లు" అంటే ఏదైనా మొత్తాల తిరిగి చెల్లింపు కొరకు ఋణగ్రహీత ఇచ్చే చెల్లింపు ఇన్‌స్ట్రుమెంట్స్ (అంటే ఏడీఎం, ఏసీహెచ్, చెక్). వీటిని బీఎఫ్ఎల్ మరియు/లేదా తన బ్యాంకర్లు ఋణగ్రహీత బ్యాంక్ నుండి పైకము పొందేందుకు ప్రైజెంట్ చేయవచ్చు.
3. "ఋణగ్రహీత బకాయిలు" అంటే ఈ ఋణము లేదా మరే ఇతర ఋణము/ల నిబంధనల మేరకు ఋణగ్రహీతచే చెల్లించబడవలసిన అన్ని మొత్తాలు, ఫీజులు, ఖర్చులు, దార్జీలు, పన్నులు మరియు అన్ని మరియు మరే ఇతర డబ్బులు.
4. "డిఫాల్ట్ వడ్డీ" అంటే ఏదైనా డిఫాల్ట్ సంఘటన మరియు షెడ్యూల్ యొక్క పారా ఈ లో వివరించబడిన విధంగా జరిగినప్పుడు చెల్లింపు బకాయి తేదీ నుండి చెల్లింపు తేదీ వరకు బీఎఫ్ఎల్ విధించే వడ్డీ.
5. "బకాయి తేదీ" అంటే ఋణగ్రహీత నుండి చెల్లింపుకు సంబంధించి ఏదైనా మొత్తాలు బకాయి ఉన్న తేదీలు, మరింతగా ఈ ఒప్పందము యొక్క షెడ్యూల్ లోని పారా డీలో నిర్దేశించిన విధంగా
6. "జామీనుదారుడు" అంటే ఋణగ్రహీత యొక్క ఋణానికి అతని/ఆమె చట్టపరమైన ప్రతినిధులు, అనుమతించబడిన అసైనీలు, కార్యనిర్వహణాధికారులు, నిర్వాహకులుగా వర్తించే విధంగా పూచీ లేదా హామీ ఇచ్చే ఒక వ్యక్తి
7. "వాయిదా(లు)/ఈఎంఐ" అంటే ఇరుపక్షాల మధ్య ఒప్పందము ప్రకారము నిర్దిష్ట కాలవ్యవధులలో చెల్లించవలసిన అసలు మరియు వడ్డీ కలిపిన ఒక మొత్తము. సమానంగా విభజించబడిన లేదా అసమానంగా ఉన్న వాయిదాల యొక్క పనితీరు షెడ్యూల్ యొక్క భాగము డి లో సమగ్రంగా వివరించబడింది.
8. "వడ్డీ" అంటే వర్తించే విధంగా స్థిరమైన లేదా ఫ్లోటింగ్ వడ్డీ రేటు.
9. "ఋణము" అంటే ఈ ఒప్పందములో పేర్కొనబడిన నియమ నిబంధనల ప్రకారము ఋణగ్రహీతకు లేదా ఋణగ్రహీత ఆదేశించిన వారికి బీఎఫ్ఎల్ చే అందించబడిన మొత్తము. (షెడ్యూల్ యొక్క భాగము డి)
10. "పేనల్ దార్జీలు" అంటే ఋణగ్రహీత వాయిదాలను లేదా దార్జీలను లేదా ఖర్చులను ఆయా బకాయి తేదీలలో చెల్లించని కారణంగా విధించబడే రుసుములు లేదా దార్జీలు, షెడ్యూల్ యొక్క భాగము ఈ లో మరింతగా నిర్దేశించబడింది.
11. "ఉత్పత్తి" అంటే బజాజ్ ఆటో లిమిటెడ్ వారిచే తయారుచేయబడిన/అమ్మబడిన ఏదైనా ఆటోమొబైల్, దీనిలో ద్విచక్ర లేదా మూడు-చక్రాల మరియు/లేదా ఈ ఋణ ఒప్పందము ప్రకారము మరియు ఈ ఋణ ఒప్పందము యొక్క షెడ్యూల్ లో పేర్కొనబడినటువంటి ఫైనాన్స్ చేయాలని అభ్యర్థించబడిన ఉత్పత్తులు ఉంటాయి కాని వాటికే పరిమితము కావు. (షెడ్యూల్ యొక్క భాగము సి)
12. "టొన్స్ దార్జీలు" అంటే వాయిదా(ల)ను ఆయా బకాయి తేదీలలో చెల్లించకపోవడము కారణంగా విధించబడే దార్జీలు మరియు వీటిలో బీఎఫ్ఎల్ మరియు/లేదా వారి బ్యాంకర్లచే ప్రైజెంట్ చేయబడినప్పుడు ఋణగ్రహీత బ్యాంకర్లచే మాండేట్ రిటర్న్ లేదా ఇతర తిరిగిచెల్లింపు విధానాల కొరకు ఆయా బకాయి తేదీలలో లేదా అంతకుముందు వాయిదా చెల్లించకపోవడము ఉంటాయి. షెడ్యూల్ యొక్క భాగము ఈ లో పూర్తిగా వివరించబడిన విధంగా ఉంటుంది.
13. "షెడ్యూల్" అనేది ఈ ఒప్పందము యొక్క అంతర్గత భాగముగా ఏర్పడే ఒక అనుబంధాన్ని సూచిస్తుంది. ఇందులో ఋణగ్రహీతకు అందించబడిన ఋణము యొక్క వివరాలు మరియు దానికి సంబంధించి ఇరుపక్షాల మధ్య ఒప్పందం చేసుకోబడిన ఒక భవిష్యత్ తేదీకి చేసుకున్న ఏదైనా సవరణలు ఉంటాయి.
14. "డీలర్" అంటే బజాజ్ ఆటో లిమిటెడ్ వారిచే తన ఉత్పత్తుల అమ్మకాల కొరకు అధీకృతమైన ఒక సంస్థ మరియు "సబ్-డీలర్" అంటే ఆ డీలర్ లేదా బజాజ్ ఆటో లిమిటెడ్ వారిచే అధీకృతమైన ఒక సంస్థ. (షెడ్యూల్ యొక్క భాగము బి) మరియు వీరు బీఎఫ్ఎల్ యొక్క నగదు సేకరణల కొరకు కూడా అధికారము ఇవ్వబడి ఉంటారు. డైరెక్ట్ క్యాష్ కలక్షన్ పద్ధతి ప్రకారము తిరిగి చెల్లిపు కొరకు ఋణగ్రహీత/జామీనుదారుడు వీరిని ఎంచుకుంటారు.
15. "విక్రేత" అంటే ఈ ఋణ ఒప్పందము ప్రకారము ఫైనాన్స్ కొరకు అభ్యర్థించబడిన ఏదైనా ఉత్పత్తి యొక్క అమ్మకందారుడు. (షెడ్యూల్ యొక్క భాగము బి)
16. గ్రూప్ కంపెనీలు అంటే బీఎఫ్ఎల్ యొక్క అనుబంధ సంస్థలు, మరియు/లేదా గ్రూప్ సంస్థలు.
17. వివరణలు: i) ఏకవచనము అనేదానిలో బహువచనము అని కూడా తీసుకోబడుతుంది మరియు ఏదైనా ఒక లింగము అనేదానిలో ఇతర లింగాలు కూడా చేరి ఉంటాయి; ii) "ఇంక్లూడ్స్" లేదా "ఇంక్లూడింగ్" అనేది ఎలాంటి పరిధి లేవని అర్థం చెప్పుకోవచ్చు; iii) రిపరెన్స్ సులభము కావడము కొరకు శీర్షికలు ఇవ్వబడ్డాయి మరియు ఒప్పందము యొక్క నిర్మాణము మరియు వివరణలో ఉపక్రిందబడతాయి.

2. ఋణగ్రహీత/జామీనుదారుడు ఈ క్రింది విధంగా అంగీకరిస్తారు, ఒప్పుకుంటారు:

1. బీఎఫ్ఎల్ మరియు/లేదా దాని ఉద్యోగులు మరియు/లేదా దాని విక్రేతలు ఏదైనా మూడవ పార్టీ నుండి అనుగుణమైన విచారణలు చేయుటకు, సమాదారాన్ని తెలుసుకొనుటకు మరియు అందజేయబడిన ఏదైనా లేదా మొత్తం సమాదారాన్ని మరియు ఋణాల యొక్క తిరిగిచెల్లింపు ట్రాక్ ను ఏదైనా క్రెడిట్ బ్యూరోలకుల్ లేదా మరే ఇతర వ్యక్తి/సంస్థలకు పెల్లడి చేయుటకు హక్కు కలిగి ఉంటారు.
2. బీఎఫ్ఎల్ ద్వారా ఋణ మొత్తము, బజాజ్ ఆటో లిమిటెడ్ యొక్క డీలర్ కు/లేదా డీలర్ యొక్క సబ్ డీలర్ కు మరియు/లేదా ఉత్పత్తుల యొక్క విక్రేతలకు లేదా ఋణగ్రహీతకు లేదా ఋణగ్రహీత అభ్యర్థించిన మరియు బీఎఫ్ఎల్ ఆమోదించిన మరే ఇతర పార్టీకైనా, ఒకటి లేదా బహుళ వాయిదాలలో, చెల్లించబడిన తరువాతనే ఋణము అందజేయబడినదిగా పరిగణించబడుతుంది. బీఎఫ్ఎల్ చేసే ఇటువంటి చెలింపులన్నీ బకాయి ఉన్న ఋణముగా పరిగణించబడతాయి మరియు ఋణగ్రహీత ఈ మొత్తాన్ని వర్తించే వడ్డీతో సహ షెడ్యూల్ (భాగము డి) లో నిర్దేశించిన విధంగా ఆయా బకాయి తేదీలలో తిరిగి చెల్లించబడతాయి. అంతేకాకుండా, బీఎఫ్ఎల్ నుండి ఋణము అందజేయబడిన తేదీనే ఋణము తేదీగా ఋణగ్రహీత అంగీకరిస్తారు.
3. ఋణాన్ని ఉపయోగించుకునే ముందు షెడ్యూల్ (భాగము డి) లో నిర్దేశించిన విధంగా నాన్-రీఎండబుల్ దార్జీలు/ముందస్తు వడ్డీని చెల్లించుటకు ఋణగ్రహీత అంగీకరిస్తారు. బజాజ్ ఆటో లిమిటెడ్ యొక్క డీలర్‌కు లేదా సబ్-డీలర్ లేదా మరే ఇతర ఉత్పత్తి యొక్క విక్రేతకు ఋణగ్రహీత చేసిన ఇలాంటి చెల్లింపులు వారికి బీఎఫ్ఎల్ చేసే వితరణ మొత్తము నుండి సవరించబడతాయి.
4. ఉత్పత్తి ఈ ఋణ లావాదేవికి ఒక పూచీగా ఉంటుందని మరియు ఋణగ్రహీత బకాయిలు అన్నీ, ఈ ఒప్పందము లేదా మరే ఇతర ఒప్పందము ద్వారా అయినా బీఎఫ్ఎల్ ద్వారా మరియు/లేదా దాని గ్రూప్ సంస్థల నుండి ఋణగ్రహీత అందుకున్న/లేదా అందుకోబుతున్న అన్ని ఇతరల ఋణాలతో సహా, ఏదైనా ఉంటే, అవి పూర్తిగా చెల్లించబడే వరకు బీఎఫ్ఎల్ కు అనుకూలంగా తనఖాచేయబడి ఉంటయని ఋణగ్రహీత అంగీకరిస్తారు.
5. ఆటోమొబైల్ ను ప్రాంతీయ రవాణా కార్యాలయములో రిజిస్టర్ చేసి రిజిస్ట్రేషన్ సంఖ్యతో సహా సంబంధిత రిజిస్ట్రేషన్ పత్రాల కాపీలను బీఎఫ్ఎల్ రిజిస్టర్డ్ కార్యాలయానికి కొనుగోలు ఇన్వాయిస్ తేదీ నుండి 15 రోజుల లోపల పంపించాలి. బీఎఫ్ఎల్ రిజిస్టర్డ్ కార్యాలయములో ఆవశ్యకతమైన డాక్యుమెంట్లు సబ్మిట్ చేయబడిన తరువాత మరియు ఈ ఒప్పందము మరియు మరే ఇతర ఒప్పందాలు/అనుబంధాల ప్రకారము ఋణగ్రహీత నుండి ఎలాంటి బకాయిలు లేనప్పుడు మాత్రమే బీఎఫ్ఎల్ పార్క్ 35 మరియు ఇతర ధృవీకరణ పత్రాలను అందజేస్తుంది.
6. ఉత్పత్తి ఒక ఆటోమొబైల్ అయితే, అది రిజిస్టర్ అయిందని మరియు బీఎఫ్ఎల్ పేరున తనఖా చేయబడిందని నిర్ధారించుటకు.
7. షెడ్యూల్ యొక్క భాగము డి లో వివరించబడిన మరియు సమయానుసారంగా సవరించబడిన విధంగా అసలు మొత్తము (ఋణము మొత్తము) మరియు ఫైనాన్స్ దార్జీలు/వడ్డీ కలిపి సెలవారి వాయిదాలలో ఋణగ్రహీత చెల్లిస్తారు.
8. ఫైనాన్స్ దార్జీలు/వడ్డీ రిడ్యూసింగ్ బ్యాలన్స్ పద్ధతిలో క్రోడీకరించబడుతుంది మరియు ప్రతి వాయిదా చివరిలో బకాయి ఉన్న అసలు మొత్తము మారుతుంది.
9. ఋణగ్రహీత చెల్లించవలసిన అన్ని మొత్తాలు ఈ ఒప్పందము ప్రకారము విధించిన విధంగా ఉంటాయి మరియు/లేదా రేట్లు, పన్నులు, దార్జీలు, విధింపులు, లవీలు, డ్యూటీలు మరియు విధించబడిన మొత్తాలలో పెరుగుతాయి మరియు ఋణగ్రహీత బకాయిలలో భాగము అవుతాయి.
10. బీఎఫ్ఎల్ కు తన రిజిస్టర్డ్ కార్యాలయము వద్ద తమ పన్ను రిజిస్ట్రేషన్ వివరాలను అందజేస్తానని మరియు ఇటువంటి పన్నుల క్లెయిమ్ యొక్క నష్టానికి లేదా క్రెడిట్ కు సంబంధించి ఎలాంటి క్లెయిమ్ చేయనని ఋణగ్రహీత అంగీకరిస్తారు. అలాగే ఋణగ్రహీత సరైన రిజిస్ట్రేషన్ సంఖ్యను అందించడము ఋణగ్రహీత బాధ్యతని అని అంగీకరిస్తారు. ఒకవేళ వస్తువుల మరియు సేవల పన్ను (జీఎస్‌టీ) రిజిస్ట్రేషన్ సంఖ్యను ఋణగ్రహీత అందించలేకపోతే, ఋణగ్రహీత జీఎస్‌టీ ప్రకారము అన్‌రిజిస్టర్డ్ గా పరిగణించబడతాడు. జీఎస్‌టీఐఎన్ యొక్క తనిఖీకి బీఎఫ్ఎల్ బాధ్యత వహించదు.
11. ఋణగ్రహీత బకాయిల తిరిగి చెల్లింపుల కొరకు మాండేట్/లను అందజేయుటకు మరియు సంతకము చేయుటకు ఋణగ్రహీత అంగీకరిస్తారు మరియు ఇలాంటి మాండేట్ ను బీఎఫ్ఎల్ మరియు/లేదా తన బ్యాంకర్లు ప్రైజెంట్ చేసినప్పుడు క్లియర్ అయ్యేందుకు ఆయా బకాయి తేదీలలో తమ బ్యాంక్ ఖాతాలలో తగినంత నిధులు ఉంటాయని నిర్ధారిస్తారు
12. ఇలాంటి మాండేట్ యొక్క చెల్లింపు నిలుపుదలను జారీ చేయనని మరియు/లేదా ఇలాంటి మాండేట్ ను ఇచ్చడిన బ్యాంక్ ఖాతాను మూసివేయనని ఋణగ్రహీత అంగీకరిస్తారు. ఒకవేళ ఋణగ్రహీత తప్పనిసరిగా ఇలా చేయవలసి వస్తే, 3 పనిదినములలో బీఎఫ్ఎల్ సూచించిన విధానములో బీఎఫ్ఎల్ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయానికి మార్పిన మాండేట్ ను పంపిస్తానని ఋణగ్రహీత అంగీకరిస్తారు మరియు ఋణగ్రహీత షెడ్యూల్ (భాగము డి) లో వివరించబడిన విధంగా మాండేట్ ను స్వాప్ చేయుటకు అయ్యే మొత్తాన్ని చెల్లించే బాధ్యత కలిగి ఉంటాడు.
13. ఒకవేళ మాండేట్ తిరస్కరించబడితే మరియు/లేదా ఋణగ్రహీత యొక్క బ్యాంకర్లచే హానర్ చేయబడకపోతే, బీఎఫ్ఎల్ తన సొంత ఏచ్చికముతో ఎలాంటి తాఖీదు లేకుండా, బీఎఫ్ఎల్ సరైనది అని భావించిన్ని సార్లు మాండేట్(ల) ను తిరిగి-ప్రైజెంట్/ప్రైజెంట్ చేయగలదు.
14. ఒకవేళ బీఎఫ్ఎల్ మరియు/లేదా తన బ్యాంకర్లు ఇలాంటి మాండేట్ యొక్క ప్రైజెంటేషన్/రీప్రైజెంటేషన్ కు సంబంధించి ఏదైనా సాంకేతిక సమస్యలను ఎదుర్కొంటూ ఉంటే, బీఎఫ్ఎల్ బ్యాంకర్లకు మరియు/లేదా అధీకృత ఏజెన్సీలకు నేరుగా చెల్లింపు చేయుటకు మరియు/లేదా కొత్త మాండేట్ ను అందించుటకు మరియు/లేదా బీఎఫ్ఎల్ సూచించిన విధంగా మరొక తిరిగిచెల్లింపు విధానానికి మారడానికి ఋణగ్రహీత అంగీకరిస్తారు.
15. మాండేట్ యొక్క డిసోనార్ సందర్భములో, ఋణగ్రహీత బీఎఫ్ఎల్ కు తన రిజిస్టర్డ్ కార్యాలయము వద్ద/లేదా తన నియమించబడిన సేకరణ కేంద్రాల వద్ద (నగదు, డిజిటల్ చెల్లింపు లేదా డీడీ రూపములో) 3 పనిదినములలోపల వర్తించే జరిమానాతో సహా బకాయి ఉన్న మొత్తాలను చెల్లించుటకు ఋణగ్రహీత అంగీకరిస్తారు.
16. మరే ఇతర కారణాల వలన బీఎఫ్ఎల్ మాండేట్ ను ప్రైజెంట్ చేయని సందర్భములో వాయిదాలను సకాలములో చెల్లించవలసిన ఋణగ్రహీత బాధ్యత ప్రభావితం కాదు.
17. బీఎఫ్ఎల్ కు బాకీ ఉన్న మొత్తాలను, ఋణగ్రహీత బకాయిలతో సహా కాని వాటికి పరిమితం కాకుండా, ఎలాంటి మినహాయింపులు/సెట్ ఆఫ్ లు లేకుండా చెల్లించుటకు ఋణగ్రహీత అంగీకరిస్తారు.
18. బకాయి ఉన్న మొత్తాల కొరకు బీఎఫ్ఎల్ క్రెడిట్/డిస్చార్జ్ ను తన బ్యాంక్ ఖాతాలలోకి ఆ బకాయిలు మరియు క్రెడిట్ యొక్క చెల్లింపు జరిగిన తరువాత మాత్రమే జరుగుతుంది.
19. ఈ ఒప్పందము యొక్క సారాంశము సమయము (సెలవారి బకాయి తేదీలు) అవుతుంది.
20. ఉత్పత్తిని చట్టవ్యతిరేక లేదా అసాంఘిక పనులకు ఉపయోగించరు అని ఋణగ్రహీత అంగీకరిస్తారు.
21. బీఎఫ్ఎల్ ప్రతినిధులు ఏ సమయములో అయినా ఉత్పత్తిని తనిఖీ చేయుటకు మరియు అన్ని డాక్యుమెంట్లను పరిశీలించుటకు అనుమతించుటకు ఋణగ్రహీత అంగీకరిస్తారు.
22. ప్రమాదము లేదా దొంగిలించబడిన ఉత్పత్తి యొక్క దుర్ఘటన కారణంగా ఉత్పన్నము అయ్యే ఉత్పత్తి యొక్క బీమా కొరకు లేదా మూడవ-పార్టి క్లెయింకు గాని ఎలాంటి పరిస్థితులలో కూడా బీఎఫ్ఎల్ బాధ్యత వహించదు. ఈ ఒప్పందము యొక్క కాలపరిమితికి బీఎఫ్ఎల్ ద్వారా గ్రూప్ బీమా కవర్ ప్రకారము ప్రీమియం చెల్లింపు యొక్క సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని ఋణగ్రహీత ఎంచుకుంటే, బీఎఫ్ఎల్ కు ఋణగ్రహీత ప్రీమియం చెల్లించిన తరువాత మాత్రమే బీఎఫ్ఎల్ ఈ సదుపాయాన్ని అంగీకరిస్తుంది. ఉత్పత్తి యొక్క దుర్ఘటన కారణంగా బీఎఫ్ఎల్ తనవైపు నుండి ఏ విధమైన పరిహారాలకు/పొందాల్లకు బాధ్యత వహించదు మరియు మూడవ-పార్టీ పట్ల బాధ్యత వహించదు.
23. బీఎఫ్ఎల్ విధించే జరిమానాల గురించి షెడ్యూల్ యొక్క భాగము ఈ లో మరింత వివరంగా వివరించబడింది.
24. బీఎఫ్ఎల్ తన సొంత నిర్ణయాధికారముతో ఏదైనా ముందస్తు వాయిదాలు/చెల్లింపు/పూచీకత్తు డిపాజిట్ ను బకాయి ఉన్న ఋణగ్రహీత బాకీలకు సవరించగలదు.
25. ఋణగ్రహీత యొక్క జీతము ఖాతా నుండి నేరుగా నెలవారి వాయిదాలు మినహాయించే విధంగా ఫైనాన్స్ అందించే ఏర్పాటు చేయబడిన సందర్భములో, చెల్లింపు బకాయి తేదీనాటికి బీఎఫ్ఎల్ ఈ మినహాయించిన మొత్తము అందుకోకపోతే, డిఫాల్ట్ వడ్డీ లేదా దార్జీలు వర్తిస్తాయి.
26. డైరెక్ట్ క్యాష్ కలక్షన్ పద్ధతిలో ఈఎంఐ/వాయిదా చెల్లింపులను ఋణగ్రహీత అంగీకరించిన సందర్భములో, బీఎఫ్ఎల్ యొక్క చెలామణి అయ్యే రసీదుపై మాత్రమే ఋణగ్రహీత అలాంటి వాయిదాలను మరియు ఇతర మొత్తాలను బీఎఫ్ఎల్ యొక్క అధీకృత నగదు సేకరణ కేంద్రాల వద్ద ఆయా బకాయి తేదీ నాడు లేదా అంతకు ముందు మరియు అలాంటి కేంద్రాల సాధారణ పనిగంటలలో చెల్లించుటకు ఋణగ్రహీత అంగీకరిస్తారు.
27. అందుకోబడిన మొత్తాలు ఓవర్‌డ్యూ వాయిదాలు, జరిమానా వడ్డీ, దార్జీలు, క్లెయిమ్స్ మరియు ఏదైనా మిగులు క్రమములో సరిచేయబడతాయి మరియు సవరించనివిగా ఉంచి తిరిగి అదే క్రమములో సవరించబడతాయి. బీఎఫ్ఎల్ తన సొంత నిర్ణయాధికారములో ఎలాంటి ముందస్తు తాఖీదు లేక్కుండా ఇలాంటి క్రమాన్ని మార్చవచ్చు.
28. పూర్తి మొత్తాన్ని చెల్లించిన తరువాత మరియు బీఎఫ్ఎల్ కు చేసిన ఒప్పందము ప్రకారము ఋణగ్రహీత ద్వారా ఎలాంటి బకాయిలు లేనప్పుడు మాత్రమే తప్ప ఒప్పందాన్ని రద్దు చేసే హక్కు ఋణగ్రహీతకు ఉండదు.
29. చెల్లించవలసిన మొత్తాల ఓవర్‌డ్యూ ఉన్న సందర్భాలలో, బీఎఫ్ఎల్ తన సొంత నిర్ణయాధికారముతో మరియు ఎలాంటి కారణాలను పేర్కొనకుండా, 5 రోజుల గడువులో బాకీ ఉన్న మొత్తాన్ని చెల్లించమని ఋణగ్రహీతను కోరవచ్చు.
30. డీలర్/సబ్-డీలర్/విక్రేత నుండి ఉత్పత్తి యొక్క డెలివరీ/డెలివరీలో జాప్యము/ఉత్పత్తిని అంగీకరించుటకు సంబంధించి మరియు/లేదా ఉత్పత్తి నాణ్యత, పరిస్థితి, పిటిషన్, అనుగుణ్యత, పనితీరు, రంగు, ఆరోసి, అనుమతి, బీమా మొదలైన వాటికి సంబంధించి ఏవైనా సమస్యల విషయములో బీఎఫ్ఎల్ బాధ్యత వహించదు.
31. చిరునామా, సంప్రదింపు వివరాలలో ఏవైనా మార్పులు ఉంటే వాటిని రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా బీఎఫ్ఎల్ కు తన రిజిస్టర్డ్ కార్యాలయము వద్ద తెలియజేయాలి.
32. ఒప్పందము కాలపరిమితి సమయములో బీఎఫ్ఎల్ కోరిన విధంగా కావలసిన డాక్యుమెంట్లను అందించాలి.
33. ఉత్పత్తిని మంచి మరియు అమ్మదగిన స్థితిలో ఉండాలి మరియు పనిచేయుటకు అనుమతులు, పన్నులు, బీమా, సమ్మతి, చట్టపరంగా అవసరమైన క్లియరెన్సులు అన్నీ ఋణము కాలములో మరియు ఆ తరువాత చెలామణిలో ఉన్నాయని మరియు ఉత్పత్తిని బీఎఫ్ఎల్ నుండి వ్రాతపూర్వకమైన ముందస్తు సమ్మతి లేకుండా తన రిజిస్ట్రేషన్ స్థితి నుండి తొలగించనని ఋణగ్రహీత నిర్ధారించాలి.
34. చట్టము మరియు/లేదా బీమా పాలసీ నిర్దేశించిన విధంగా ఉత్పత్తిని ఉపయోగించుటకు లేదా దాని యొక్క వినియోగాన్ని అనుమతించుటకు మరియు సూచించిన విధంగా బీఎఫ్ఎల్ మరియు/లేదా తన అధీకృత ప్రతినిధుల ముందు ఉత్పత్తిని చూపించుటకు మరియు అనుమతించుటకు అంగీకరిస్తారు.
35. ఉత్పత్తి యొక్క వినియోగము కారణంగా ఉత్పన్నము అయ్యే చట్టపరమైన చర్యలు/వ్యాజ్యాలు/క్లెయిమ్స్ లకు బీఎఫ్ఎల్ కు భర్తీ చేయుటకు అంగీకరిస్తారు.
36. ఏ విధంగానూ ఉత్పత్తిని స్వాధీనముతో సహా తనఖా/ఫ్లెడ్జ్ చేయడము/అమ్మడము/అడ్డగించడము/బదిలీ చేయడము చేయరని అంగీకరిస్తారు.

37. ఉత్పత్తిని బీఎఫ్ఎల్ యొక్క సెక్యూరిటి ఇంట్రస్ట్ ను బలహీనపరిచే ఏ విధమైన చర్యలను చేయరని లేదా చేయకుండా ఉండడము కాని చేయరని అంగీకరిస్తారు.
38. ఋణగ్రహీత యొక్క బకాయిల తిరిగిచెల్లింపును సురక్షితం చేయుటకు బీఎఫ్ఎల్ సూచించే ఇతర చర్యలను నిర్వహిస్తారని అంగీకరిస్తారు.
39. ఒకవేళ ఉత్పత్తి దొంగిలించబడినా లేదా పాడైనా మరియు దాని కొరకు బీమా క్లెయిమ్ పైల్ చేయబడినా బీఎఫ్ఎల్ కు తెలియజేస్తారు. ఇందులో సంబంధిత పోలీసు స్టేషన్, బీమా, ఆర్టీఓ మొదలైనవారికి చేసిన వ్రాతపూర్వక ఇంటిమేషన్ కూడా ఉంటాయి.
40. డిఫాల్ట్ జరిగిన సందర్భములో ఉత్పత్తిని స్వాధీనము చేసుకొనుటకు బీఎఫ్ఎల్ ను ఆటంకపరచరు లేదా నిరోధించరు.
41. ఈ ఋణ ఒప్పందము యొక్క ఒడంబడికల అనుసరింపుటకు మరియు ఋణగ్రహీత యొక్క బకాయిల తిరిగిచెల్లింపులకు సంబంధించి జామీనుదారుడు హామీ ఇస్తారు.
42. ఈ ఒప్పందములో సూచించిన విధంగా ఏదైనా డిఫాల్ట్స్ సంభవించిన సందర్భములో ఎలాంటి అనుమానము లేకుండా ఋణగ్రహీత బకాయిలను తక్షణమే చెల్లించుటకు జామీనుదారుడు హామీ ఇస్తారు.
43. బీఎఫ్ఎల్ తో చేసుకున్న ఈ ఒప్పందము లేదా మరే ఒప్పందము ప్రకారము జామీనుదారుడు ఇచ్చిన జామీను ప్రకారము ఋణగ్రహీత యొక్క అన్ని బకాయిలు పూర్తిగా చెల్లించబడే వరకు జామీనుదారుడు హామీగా ఉంటారు
44. జామీనుదారుడి బాధ్యత ఋణగ్రహీత యొక్క బాధ్యతతో పాటుగా కలిసి మరియు విడిగా ఉంటుంది మరియు ఈ ఒప్పందము యొక్క ఉద్దేశము కొరకు ప్రధాన ఋణదాతలు ఋణగ్రహీత యొక్క బాకీ తిరిగిచెల్లించే పరిధి వరకు ఋణగ్రహీతతో పాటు జాయింట్ గా మరియు విడిగా బాధ్యత కలిగి ఉంటారు.
45. జామీనుదారుడు చిరునామా, సంప్రదింపు వివరాలలో ఏవైనా మార్పులు ఉంటే వాటిని రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా బీఎఫ్ఎల్ కు తన రిజిస్టర్డ్ కార్యాలయము వద్ద తెలియజేయాలి.
46. ఋణ ఒప్పందము ప్రకారము తన పూచీకత్తును అమలు చేస్తుందా లేదా అనేదానికి సంబంధము లేకుండా ఈ హామీ కొరకు బీఎఫ్ఎల్ పిలుపునివ్వవచ్చు మరియు ఋణగ్రహీత లేదా మరే ఇతర వ్యక్తి లేదా సంస్థకు వ్యతిరేకంగా ఏదైనా విచారణ (చట్టపరమైన లేదా మరొకటి) పైల్ చేయబడటానికి ముందు కాని, అది సమయములో కాని లేదా ఆ తరువాత కాని జామీనుదారుడికి వ్యతిరేకంగా విచారణ (చట్టపరమైన లేదా మరొకటి) జరిపించవచ్చు.
47. వారు (ఋణగ్రహీత/జామీనుదారుడు) ఈ ఋణ ఒప్పందములోని ఆర్బిట్రేషన్ క్లాజ్ నం. 8 లో కవర్ చేయబడతారు మరియు ఆర్బిట్రేటర్ ద్వారా జారీ చేయబడిన ఏదైన అవార్డ్ ద్వారా పూర్తిగా కట్టుబడి ఉంటారు.
48. ఇవ్వబడిన హామీ బీఎఫ్ఎల్ ద్వారా పూర్తిగా లేదా ఒక భాగముగా ఒక వ్యక్తికి/సంస్థలకు (సంపూర్ణంగా గా లేదా పూచీకత్తుగా) ఎలాంటి తాఖీదు లేకుండా ఋణగ్రహీత యొక్క ప్రధాన మొత్తముతోపాటుగా కేటాయించబడవచ్చు/బదిలీ చేయబడవచ్చు

3. అంతేకాకుండా ఋణగ్రహీత మరియు జామీనుదారుడు ఈ క్రింది విధంగా అంగీకరిస్తారు --

1. ఈ ఒప్పందము ప్రకారముగా ఉన్న హక్కులను ఋణగ్రహీత లేదా జామీనుదారుడు మరొక మూడవ పార్టీ/సంస్థలకు కేటాయించలేరు (సంపూర్ణంగా కాని లేదా పూచీకత్తుగా కాని)
2. ఎలాంటి తాఖీదు లేకుండా ఈ ఒప్పందము ప్రకారము ఉన్న హక్కులకు బీఎఫ్ఎల్ మూడవ పార్టీకి కేటాయించగలదు.
3. అన్ని చట్టపరమైన విచారణలు అన్నీ పూణె, మహారాష్ట్రలోని న్యాయస్థానముల న్యాయపరిధికి కట్టుబడి ఉంటాయి.
4. షెడ్యూల్ యొక్క భాగము డి లో వివరించబడిన ధార్జీలు ఋణము యొక్క కాలపరిమితికి ముంది ఋణ జప్తు సందర్భములో చెల్లించబడతాయి.
5. ఈ ఒప్పందము ప్రకారము ఉన్న ప్రతి బాధ్యత వేరొక వాటికంటే చిన్నమైనది మరియు స్వతంత్రమైనది. ఏ కారణము చేత అయినా ఒక బాధ్యత న్యాయస్థానములో అమలుచేయబడే కాకుంటే, ఋణగ్రహీత, జామీనుదారుడు ఇందుమూలముగా పేర్కొనబడిన ఇతర బాధ్యతలను కట్టుబడి ఉంటారు.
6. ఋణగ్రహీత బకాయిలు లేదా అందులోని భాగాన్ని హోల్డింగ్ కంపెనీ/హోల్డింగ్ కంపెనీ అసోసియేట్/జాయింట వెంచర్ లేదా ఏదైనా బజాజ్ గ్రూప్ కంపెనీ యొక్క పేరెంట్/అనుబంధ సంస్థ/సహ అనుబంధ సంస్థల ద్వారా బకాయి ఉన్న మొత్తాల కొరకు సెట్ ఆఫ్ చేయవచ్చు
7. ఈ ఋణము మరియు ఇతర ఋణాలు ఒకవేళ ఉంటే, పూర్తి అయిన తరువాత ఫార్మ్ 35 మరియు ఇతర డాక్యుమెంట్లను బీఎఫ్ఎల్ ప్రక్రియ చేస్తుంది మరియు ఒకవేళ ఋణగ్రహీత వీటిని మూడు నెలల తరువాత అందుకోకపోతే, ఋణగ్రహీత తన ఋణ సంబ్యను రిపరెన్స్ గా సూచిస్తూ పూణెలోని తన రిజిస్టర్డ్ కార్యాలయానికి బీఎఫ్ఎల్ కు వ్రాయవచ్చు.

4. డిఫాల్ట్ సంఘటనలు:

ఋణగ్రహీత/జామీనుదారుడు ఈ ఒప్పందములో ఉన్న బాధ్యతలు మరియు అనుబంధాలకు కట్టుబడి ఉండకపోతే లేదా ఈ క్రింది సంఘటనలలో ఏదైనా ఒకటి లేదా ఎక్కువ సంభవించినట్లైతే, ఒక డిఫాల్ట్ జరిగినట్లు ఋణగ్రహీత మరియు జామీనుదారుడు అంగీకరిస్తారు (ప్రతి ఒక్కటి "ఒక డిఫాల్ట్ సంఘటన"):

1. నెలవారి వాయిదాలు లేదా దానిలో భాగాన్ని చెల్లించడములో మరియు/లేదా ఈ ఒప్పందము మరియు/లేదా ఋణగ్రహీత మరియు బీఎఫ్ఎల్ ల మధ్య ఇకపై అమలు అయ్యే మరే ఇతర ఒప్పందము(లు)/డాక్యుమెంటు(లు)/ఋణాల ప్రకారము బీఎఫ్ఎల్ కు బాకీ ఉన్న మరియు చెల్లింపవలసిన మరే ఇతర మొత్తాల చెల్లింపులో కాని ఏదైనా జాప్యము లేదా డిఫాల్ట్ జరిగినప్పుడు.
2. ఋణగ్రహీత బీఎఫ్ఎల్ కు ఏవైనా తప్పుడు లేదా అబద్ధపు ప్రానినిధ్యాలు లేదా వారెంటీలు మౌఖికంగా కాని వ్రాతపూర్వకంగా కాని చేశారని తెలిస్తే.
3. ఒకవేళ ఉత్పత్తి ఏదైనా విచారణకు సంబంధించి ఒక అధికారి, అథారిటీ లేదా మరే ఇతర వ్యక్తి చేత అయినా అధికారికంగా స్వాధీనపరుచుకోబడినా, జతచేయబడిన, లేదా కష్టడీలోకి తీసుకోబడిన లేదా డిస్క్రయిమ్ అయినా, దొంగిలించబడిన లేదా పాడుచేయబడినా లేదా దుర్ఘటన ద్వారా మూడవ వ్యక్తికి కారీరిక గాయాలు అయినా లేదా
4. ఒకవేళ ఋణగ్రహీత చనిపోతే, దివాళా అయితే/తన క్రెడిటార్లతో కలిసి మరియు/లేదా తన ఆస్తులు లేదా ప్రాపర్టీలలో దేనినైనా జతచేయుటకు లేదా సరిచేయుటకు లేదా మరే ఇతర ప్రక్రియల కొరకు అయినా అనుమతిస్తే. తన ఇంట్రస్ట్ లేదా సెక్యూరిటీకి హాని చేస్తుంది అని ఏ సంఘట గురించి అయినా బీఎఫ్ఎల్ అభిప్రాయపడితే.
5. ఋణగ్రహీత లేదా జామీనుదారుడు ఈ ఒప్పందము లేదా బీఎఫ్ఎల్ తో చేసిన మరే ఇతర ఒప్పందము ప్రకారము అయినా ఏదైనా పొరపాటు చేస్తే.
6. ఋణ వాయిదాల తిరిగి చెల్లింపు కొరకు ఇచ్చిన మాండేట్/చెక్ ల చెల్లింపు నిలిపివేతకు ఋణగ్రహీత ఇచ్చిన సూచన.
7. ఉత్పత్తి యొక్క రిజిస్టేషన్ ధృవీకరణ పత్రాన్ని అందింపులలో మరియు/లేదా బీఎఫ్ఎల్ తో టినిపిపియరీగా ఉత్పత్తిని బీమా చేయులలో, మరియు బీమా కాపిని సబ్మిట్ చేయులలో మరియు/లేదా ఉత్పత్తి యొక్క బీమా పునరుద్ధరణలో ఋణగ్రహీత విఫలము అయితే.

5. డిఫాల్ట్ పర్యవసానాలు

ఏదైనా డిఫాల్ట్ సంఘటన జరిగినప్పుడు, మరియు ఆ తరువాత ఏ సమయములో అయినా, అటువంటి సంఘటన కొనసాగుతూ ఉంటే, బీఎఫ్ఎల్ చట్టప్రకారము లేదా ఈక్వీటీలో లేదా ఈ ఒప్పందము ప్రకారము ఉన్న ఇతర హక్కులు మరియు పరిష్కారాల పట్ల ఎలాంటి పక్షపాతము లేకుండా ఈ క్రింది విధంగా చేయవచ్చు:

1. మొత్తం ఋణాన్ని తిరిగి కట్టేయమనవచ్చు, ఋణగ్రహీత యొక్క బకాయిలతో సహ ఇందులో ఉంటాయి కాని వాటికే పరిమితము కావు మరియు అదే మొత్తము ఎలాంటి తాఖీదు లేకుండా ఋణగ్రహీత ద్వారా బీఎఫ్ఎల్ కు చెల్లించబడుతుంది. ఇలాంటి చెల్లింపు చేయలకపోయిన సందర్భములో, ఋణగ్రహీత బీఎఫ్ఎల్ మరియు/లేదా తన ప్రతినిధులకు, బీఎఫ్ఎల్ పైనాన్స్ చేసిన ఉత్పత్తిని లేదా చెల్లించవలసిన మొత్తానికి సమానమైన విలువ కలిగిన మరియు బీఎఫ్ఎల్ ద్వారా అంగీకరించబడిన మరే ఇతర ఉత్పత్తిని అయినా తిరిగి ఇచ్చేస్తారు. బీఎఫ్ఎల్ ఆ ఉత్పత్తిని మరియు మరే ఇతర ఉత్పత్తిని అయినా అమ్మివేసి ఆ వచ్చిన పైకాన్ని ఋణగ్రహీత బకాయిలకు సవరించే హక్కు కలిగి ఉంటుంది. ఒకవేళ ఏదైనా లోటు ఉంటే (అమ్మకములపై సమ్మము) ఆ మొత్తాన్ని ఋణగ్రహీత మరియు/లేదా జామీనుదారుడు చెల్లిస్తారు.
2. ఋణగ్రహీత ఇచ్చిన ఏదైనా మాండేట్ ను ప్రజెంట్ చేయుట మరియు ఎన్క్యాష్ చేయుట;
3. ఎన్.ఐ. చట్టములోని సెక్షన్ 138 మరియు పేమెంట్ మరియు సెటిల్మెంట్ సిస్టమ్స్ చట్టము, 2007 లోని సెక్షన్ 25 మొదలైనవాటితో సహా చలామణిలో ఉన్న చట్టాల ప్రకారము చట్టపరమైన విచారణలకు ఆదేశించవచ్చు
4. డిఫాల్ట్ జరిగిన తేదీ నుండి 3 రోజుల లోపల ఉత్పత్తి యొక్క భౌతిక స్వాధీనతను పొందడము మరియు దానిని ఋణగ్రహీత యొక్క బకాయిల నిమిత్తము అమ్మివేయడము. బీఎఫ్ఎల్ మరియు/లేదా తన ప్రతినిధులు ఉత్పత్తిని స్వాధీన పరుచుకొనుటకు ప్రాంగణములోనికి ప్రవేశించవచ్చునని మరియు బీఎఫ్ఎల్ మరియు/లేదా తన ప్రతినిధులు అలా చేయులను ఆటంకపరచరు/నివారింపును చేయరని ఋణగ్రహీత/జామీనుదారుడు అంగీకరిస్తారు
5. ఉత్పత్తి యొక్క అమ్మకాన్ని ముందుగా ఋణానికి సంబంధించిన అన్ని ఖర్చులు, ధార్జీలు, జరిమానాలు మరియు
6. డిఫాల్ట్ ధార్జీలకు, రెండవది వడ్డీ మిగులు మరియు బీఎఫ్ఎల్ కు ఋణగ్రహీత చెల్లించవలసిన ఇతర చెల్లింపులకు మరియు ఆ తరువాత మంజూరు అయిన ఋణము యొక్క బకాయి అసలు మొత్తమునకు సరిపోయేలాగా చేస్తారు లేదా తన సొంత నిర్ణయాధికారముతో ఏ క్రమములో అయినా చేయవచ్చు.
7. ఏ సమయములో అయినా, ఋణము రీకాల్ చేయబడిందా అనేదానికి సంబంధము లేకుండా బీఎఫ్ఎల్ వద్ద ఉన్న మరే ఇతర పరిష్కారము పట్ల పక్షపాతము లేకుండా ఉత్పత్తిని స్వాధీన పరుచోవడము. ఒకవేళ బీఎఫ్ఎల్ అభిప్రాయములో ఋణగ్రహీత ఈ ఒప్పందము ప్రకారము ఉన్న బకాయి పైకము కట్టరేమో అన్న అనుమానం ఉన్నా లేదా బీఎఫ్ఎల్ పూచీకి హాని ఉండని అనుకున్నా. ఋణగ్రహీత యొక్క డిఫాల్ట్ ను సిబిల్ లేదా అలాంటి ఇతర క్రెడిట్ ఏజెన్సీలకు బీఎఫ్ఎల్ సరైనది అని అనుకున్న విధంగా తెలియజేయడము
8. ఋణగ్రహీత యొక్క పేరు లేదా తన కంపనీ/యూనిట్/సంస్థ యొక్క పేరును మరియు/లేదా తన డైరెక్టర్లు/వాటాదారులు/భాగస్వామోలు/యజమానుల యొక్క పేర్లను డిఫాల్టర్లుగా ఋణదాత లేదా ఆర్బీఐ తమ సొంత నిర్ణయాధికారము మేరకు సరైనది అని అనుకున్న విధముగా వెల్లడించడము, ప్రదురించడము లేదా వివరాలను తెలియజేయడము.
9. ఇలా అమ్మివేసిన ఉత్పత్తి లేదా ఏదైనా వస్తువులు లేదా అప్తికి సంబంధించి మూడవ పార్టీ చేసే క్లెయిమ్ కొరకు ఋణగ్రహీత బీఎఫ్ఎల్ ను బాధ్యతగా నిలబిట్టవచ్చు (షెడ్యూల్ యొక్క భాగము డి లో ఉత్పత్తి గురించి మరింతగా వివరించబడింది), వీటిలో అలాంటి మూడవ పార్టీ ఎలాంటి ఆసక్తి కలిగి ఉండదు.

6. ఉత్పత్తిని స్వాధీన పరచుకోవడము మరియు అమ్మివేయడము:

1. డిఫాల్ట్ సంఘటన జరిగిన సందర్భములో బీఎఫ్ఎల్ ఋణగ్రహీతకు తన వద్ద చివరిగా అందుబాటులో ఉన్న సంప్రదింపు వివరాలకు ఒక మౌఖిక మరియు/లేదా వ్రాతపూర్వక కమ్యూనికేషన్/తాఖీదు తరువాత ఆ ఉత్పత్తిని స్వాధీనపరచుకుంటుంది
2. స్వాధీనపరచుకున్న తరువాత బీఎఫ్ఎల్/తన అధీకృత అధికారులు/తన ఏజెంట్లు ఆ ఉత్పత్తి యొక్క సమగ్ర ఇన్వెంటరీ తీసుకుంటారు.
3. తమ లయబిలిటీని పూర్తిగా, రీపొజెషన్ పై బీఎఫ్ఎల్ విధించిన ఖర్చులతో సహా కట్టమని ఋణగ్రహీతకు బీఎఫ్ఎల్ అయిదు రోజుల నోటీసు ఇస్తుంది.
4. ఒకవేళ ఋణగ్రహీత లయబిలిటిని చెల్లించుటలో విఫలము అయితే, సంబావ్య కొనుగోలు దారుల నుండి అభ్యర్థనలను సేకరించి మరియు అందుకున్న కోట్స్ లో అత్యధికమైన దానికి అమ్మి పారదర్శక ప్రక్రియ ద్వారా ఆ ఉత్పత్తిని అమ్మి వాక్కు బీఎఫ్ఎల్ కు ఉంటుంది
5. ఆ అమ్మికము వలన ఇంకా లోటు/నష్టముగా ఉన్న మొత్తాన్ని రికవర్ చేసుకునేందుకు మరియు అనుగుణ్యమైన చట్టపరమైన చర్య తీసుకునేందుకు బీఎఫ్ఎల్ హక్కు కలిగి ఉంటుంది.

7. ఉమ్మడి ఒడంబడికలు

బీఎఫ్ఎల్, ఋణగ్రహీత మరియు జామీనుదారులు ఈ క్రింది విధంగా అంగీకరిస్తారు --

1. ఈ ఒప్పందానికి సంబంధించి ఋణగ్రహీత, జామీనుదారులపై అన్ని తాఖీదులు ఈ ఒప్పందములోని షెడూల్ లో పేర్కొనబడిన లేదా చివరిగా తెలిసిన చిరునామా వద్ద ఇవ్వబడితే చెలామణి అవుతాయి. అలాగే ఋణగ్రహీత/జామీనుదారుడు కమ్యూనికేట్ చేసిన విధనములో, బీఎఫ్ఎల్ లో రిజిస్టర్ చేయబడిన వివరాలు లేదా బీఎఫ్ఎల్ సూచించిన/అర్థం చేసుకున్న విధానములో పంపించబడిన ఏదైనా ప్రకటన లేదా తాఖీదు చెలామణి అయ్యే సేవగానే భావించబడుతుంది అని ఋణగ్రహీత/జామీనుదారుడు అంగీకరిస్తారు. బీఎఫ్ఎల్ కు తాఖీదులు తన రిజిస్టర్డ్ కార్యాలయములో మాత్రమే అందించబడతాయి మరియు రిజిస్టర్డ్/స్పీడ్ పోస్ట్ ద్వారా మాత్రమే పంపిందాలి. ఒకవేళ ఇలాంటి తాఖీదులు ఆర్డినరి/రిజిస్టర్డ్-స్పీడ్ పోస్ట్ ద్వారా పంపించబడితే 48 గంటల సమయము పరిగణించబడుతుంది మరియు ఒకవేళ ఎలెక్ట్రానిక్ విధానములో పంపించబడితే తక్షణమే పరిగణించబడుతుంది.
2. బీఎఫ్ఎల్ తన సొంత నిర్ణయాధికారముతో వడ్డీలో రాయితీ, చివర్ వాయిదా రద్దు, క్యాప్ బ్యాక్ లేదా మరేదైనా ప్రత్యేకమైన పథకాలను అందించవచ్చు అని ఋణగ్రహీత మరియు జామీనుదారుడు అర్థంచేసుకున్నారు, అయితే ఈ మొత్తాలు ఋణగ్రహీతకు అన్ని ఋణ వాయిదాలను సకాలములో మాండేట్/చెక్/ల డిపాసిటర్ లేకుండా చేసినప్పుడే చెల్లించబడతాయి.
3. షెడ్యూల్ యొక్క భాగము డిలో నిర్ధిశించిన విధంగా ఋణగ్రహీత బీఎఫ్ఎల్ కు అన్ని వాయిదాలను బాకీ తేదీలలో చెల్లించితే మరియు ఈ ఒప్పందము లేదా మరే ఇతర ఒప్పందాలు/షెడ్యూల్స్ ప్రకారము బీఎఫ్ఎల్ కు ఋణగ్రహీత చెలించవలసిన ఇతర మొత్తాలు చెల్లించిన తరువాత, ఋణము క్లోజ్ చేయబడుతుంది.
4. బాకీ ఉన్న మొత్తము గురించి మరియు ఈ ఒప్పందము ప్రకారముగా ఋణగ్రహీత చెల్లించవలసిన మొత్తము గురించి ఏ విధంగా అయినా బీఎఫ్ఎల్ అందించే ఖాతా స్టేట్మెంట్ ను, దానికి సంబంధించిన ఏదైనా బిన్నాబిప్రాయాలు ఉంటే వాటిని ఇలాంటి స్టేట్మెంట్ జారీ చేసిన 3 రోజుల లోపల రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా బీఎఫ్ఎల్ కు తన రిజిస్టర్డ్ కార్యాలయానికి తెలియజేస్తే తప్ప, ఋణగ్రహీత మరియు జామీనుదారుడు బైండింగ్గా బావిస్తారు.

8. మధ్యవర్తిత్వము:

అన్ని వివాదాలు/వ్యత్యాసాలు ఈ ఒప్పందానికి చెందిన పార్టీల మధ్య స్నేహపూర్వకముగా పరిష్కారము అయ్యే విధంగా ప్రయత్నము చేయబడుతుంది. అలా చేయడానికి సాధ్యపడకపోతే, బీఎఫ్ఎల్ తన సొంత నిర్ణయాధికారముతో ఆర్బిట్రేషన్ మరియు కన్సిలియేషన్ చట్టము 1996 యొక్క నిబంధనలు మరియు దానికి సంబంధించిన ఏదైన సవరణల ప్రకారము అలాంటి వివాదాలు/వ్యత్యాసాలను పరిష్కరించుటకు ఒక సోల్ ఆర్బిట్రేటర్ ను నియమిస్తుంది. విచారణలు ఆంగ్లములో జరుగుతాయి మరియు విచారణ జరిగే స్థలము పూణె, మహారాష్ట్ర. ఆర్బిట్రేటర్ అవార్డు ఇరుపక్షాలకు కట్టుబడి ఉంటుంది. ఒకవేళ ఏ కారణాల చేత అయినా ముందుకు కొనసాగేందుకు సోల్ ఆర్బిట్రేటర్ ఇష్టపడకపోయినా లేదా అనుమర్తుడైనా లేదా మరణించినా, బీఎఫ్ఎల్ తన సొంత నిర్ణయాధికారముతో మరొక వ్యక్తిని సోల్ ఆర్బిట్రేటర్ గా నియమిస్తుంది. పైనల్ అవార్డ్ జారీ నిలిప ఉన్న సందర్భములో, ఈ ఒప్పందము ప్రకారము ఉన్న అన్ని బాధ్యతలను ఋణగ్రహీత నిర్వహించే బాధ్యత కలిగి ఉంటాడు.

9. ఇతరములు

1. బీఎఫ్ఎల్ ఒక సముచితమైన ఆచరణ కోడ్ ను ఏర్పాటు చేసింది. అది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటుంది. అది www.bajajautofinance.com వద్ద అందుబాటులో ఉంటుంది.
2. బీఎఫ్ఎల్ ఈ ఒప్పందము యొక్క నియమ నిబంధనలలో ఏదైనా మార్పులు ఉంటే వాటిని ఋణగ్రహీత/జామీనుదారుడికి తెలియజేస్తుంది (ఎలెక్ట్రానిక్ విధానము ద్వారా కాని ఆర్డినరీ పోస్ట్ ద్వారాకాని). ఇలాంటి మార్పులు ప్రాస్పెక్టివ్ గా అమలుచేయబడతాయి మరియు ఋణగ్రహీత మరియు జామీనుదారుడు వీటికి కట్టుబడి ఉంటారు.
3. సేవా సంబంధిత సమస్యల కొరకు, వినియోగదారుడు బీఎఫ్ఎల్ ను ఈ క్రింది విదంగా సంప్రదించవచ్చు:

i. కస్టమర్ హెల్ప్ లైన్ నంబర్ 09225811110 OR 1 పై లేదా బీఎఫ్ఎల్ వెబ్సైట్ లో పేర్కొనబడిన నంబర్లపై కాల్ చేయడము.

ii. మా రిజిస్టర్డ్ కార్యాలయము వద్ద సంప్రదించండి/కస్టమర్ గ్రీవెన్స్ సెల్ కు వ్రాయండి: మొదటి స్థాయి కస్టమర్ కేర్, బజాజ్ పైనాన్స్ లిమిటెడ్, అక్రూది, పాత ముంబై-పూణె రహదారి, పూణె-411035, మహారాష్ట్ర లేదా bflcustomercare@bflaf.com వద్ద ఈమెయిల్ చేయండి మొదటి 2వ స్థాయి ఎస్కలేషన్ కొరకు హెడ్ కస్టమర్ సర్వీస్ bflheadcustomercare@bflaf.com కు మరియు 3వ స్థాయి ఎస్కలేషన్ కొరకు నోడల్ అధికారి bflnodalofficer@bflaf.com కు వ్రాయండి. ఈ పిర్యాదులకు బీఎఫ్ఎల్ 7 పనిదినములలో సమాధానము ఇస్తుంది.

4. ఒప్పందము, షెడ్యూల్ మరియు దీనికి అనుబంధంగా ఉన్న ఇతర డాక్యుమెంట్లు అన్ని నియమ నిబంధనలు కలిగి ఉంటాయి మరియు దాని ముందు ఉన్న అన్ని సెగోపేయిషన్లు మరియు రైటింగ్స్ రద్దు అవుతాయి.
5. ఏ వివాదము లేదా ఏ స్వభావానికి చెందిన వ్యత్యాసము వలన అయినా ఋణగ్రహీత/జామీనుదారుడు వాయిదాల లేదా మరే ఇతర మొత్తము యొక్క చెల్లింపును నిలిపివేయకూడదు లేదా జాప్యము చేయకూడదు మరియు బీఎఫ్ఎల్ తమ తిరిగివెల్లింపు ఇన్స్టుమెంట్స్ ను ఆయా బాకీ తేదీలలో లేదా ఆ తరువాత ప్రజెంట్ చేయవలసి ఉంటుంది.
6. ఋణగ్రహీత మరియు జామీనుదారుడు తమకు బీఎఫ్ఎల్ ద్వారా ఈ ఋణ ఒప్పందములోని అన్ని అంశాలు (అన్ని నియమ నిబంధనలు) తమకు తెలిసిన తమ ప్రాంతియ బాషలో ఋణము అందుకునే సమయములో పూర్తిగా వివరించబడ్డాయని మరియు వీటి కాపీ ఒకటి ఇవ్వబడిందని (అందుకున్నారని) మరియు ఆ తరువాత మాత్రమే ఋణగ్రహీత/జామీనుదారుడు ఒప్పందము యొక్క ఆఖరి పేజీపై తమ సంతకము/టొటనవేలి ముద్రను (ఎలెక్ట్రానికల్గా/చేతితో) వేశారని ధృవీకరిస్తున్నారు. ఈ ఒప్పందము యొక్క ఏ భాగము గురించి అయినా బహుళ వివరణలు ఉంటే, ఆంగ్లము మాత్రమే అమలులో ఉంటుంది.

పైన వ్రాయబడిన ఈ రోజు, నెల మరియు సంవత్సరము నాడు సాక్షులు అన్ని పార్టీలు సెట్ చేశారు మరియు వారి వారి సాక్షాలను సబ్స్క్రైబ్ చేశారు.

ఋణగ్రహీత సంతకము | సహ-దరఖాస్తుదారుడి సంతకము | జామీనుదారుడి సంతకము | బీఎఫ్ఎల్